# మండుటెండల్లో తెల్లమల్లెలు

## కన్నేపల్లి గోపాలకృష్ణ

తెల్లవారి ఏడు గంటలకు–

భానుడు ఇంకా తన ప్రతాపాన్ని చూపని వేళ రెండు కాన్వెంటు బస్సులాగాయి.

కిల కిల మంటూ దిగారు పిల్లలందరూ. మగపిల్లలైతే వైట్ షర్టూ, బ్లూ నిక్కరూ– ఆడపిల్లలైతే వైట్ బ్లౌజ్, నీలిపరికిణీ!

అప్పుడే వికసిస్తున్న పువ్వుల్లా ఉన్నారందరూ! అందరిముఖాలూ ఫ్రెష్‌గా ఉన్నాయి చూడ్డానికి ముద్దొచ్చేటట్లు ఉన్నాయి. అందరూ ఆనందంతో కేరింతలు కొడుతున్నారు.

ఇంతలో టీచర్సువచ్చి, వాళ్ళందర్నీ రోడ్డుకిరువైపులా వరసగా నిలబెట్టారు.

ఒకవైపు ఆడపిల్లల్నీ, మరోవైపు మగపిల్లల్ని నిలబెట్టారు–అంత చిన్నవయసులోనే వారి సెల్ఫ్ గుర్తుచేస్తూ వారిలైన్లు చూడ్డానికి కనులపండువగా ఉన్నాయి వారి గంజిపెట్టిన షర్టులూ తెల్లటి కాంతిని రోడ్డులో విరచిమ్మారేమోనన్న భ్రమ కలిగిస్తున్నాయి.

రోడ్డుమీద పిల్లలు విశ్శబ్దంగా నిలబడ్డారే కానీ వారి మనసులో ఆలోచనలు అలల్లా రేగుతున్నాయి. మూడురోజుల నుంచీ కష్టపడి టీచర్లు చెప్పిందంతా మననం చేసుకుంటున్నారు వారు.

ఎనిమిది గంటలకు ఆ దార్లో ఓ మినిష్టరుగారి కారువెళ్తుంది. ఈ పిల్లల దగ్గర ఆయన తమకారు ఆపి, వారి చిరునవ్వులు స్వీకరించి తమ పర్యటనపైన సాగిపోతారు.

మినిష్టరుగారు ఆ రోడ్డమ్మట ఏదో పర్యటన కెళ్తున్నారనగానే అక్కడ దగ్గర్లోఉన్న రెండు కాన్వెంటులు సంప్రదించి ఈ ఏర్పాటు చేశాయి. వారిచ్చిన స్వాగతానికి మంత్రిగారు పొంగిపోయి, ఏమైనా గ్రాంటు ఇవ్వరా అని వాళ్ళలో అంతర్లీనంగా మెదులుతున్న ఆశ.

పావు తక్కువ ఎనిమిది అవుతుండగా డ్రైవరు, క్లీనరు గబగబా బస్సునుంచి బుట్టలు దింపారు. టీచర్లు మగపిల్లలకి తలా నాలుగు మల్లెమొగ్గలూ, ఆడపిల్లలకి తలా ఒక్కొక్క గులాబీ ఇచ్చారు.


మంత్రిగారి కారు ఆగగానే పిల్లలందరూ ఆయనకు జై కొట్టి, ఆయనమీద ఆ పువ్వులు వర్షించాలి. ఆయనకు వెయ్యడానికి ఎలాగూ మల్లెలూ, గులాబీల దండలతో రెండు కాన్వెంటుల హెడ్‌మిస్ట్రెస్‌లూ తయారుగా ఉన్నారు. పది గంటలయ్యింది మంత్రిగారి కారు జాడలేదు. రెండున్నర గంటలై వరసగా నిలబడ్డారేమో పిల్లల కాళ్ళు లాగుతున్నాయి. కూర్చుందామంటే టీచర్లు ఒప్పుకోరు. ఏ క్షణంలో మంత్రిగారు వచ్చేస్తారో అని వాళ్ళ భయం. టీచర్లు మాత్రం వంతులవారీగా కాపలా కాస్తూ, మిగిలినవాళ్ళు పక్కనే చెట్ల నీడలక్రింద సేద తీర్చుకోసాగారు.

ఎండ మండిపోతుంది. పిల్లల ఒంటిమీద నుంచి స్వేదం క్రిందకు జారి నేలను తడుపుతూంది. పిల్లల కష్టానికి నేలతల్లి ద్రవీకరించిందా అన్నట్లుంది ఆ సన్నివేశం. వారి బ్లౌజులూ, చొక్కాలు వంటికి అంటుకుపోయాయి. వారి ముఖాలు వడలిపోసాగాయి.

ఏదో మూల నుంచి ఎవరో పిల్లాడన్నాడు. 'దాహమంటూ'. అంతే! నిమిషాలమీద ఆ మాట వ్యాపించి, పిల్లలందరికీ దాహం అయ్యింది. నీళ్ళు కావాలని గోల చెయ్యసాగారు. టీచర్స్ కళ్ళెర్రజేసినా లాభం లేకపోయింది. మంత్రిగారి కారు ఎనిమిదికే వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేశారేమో, ఎవరూ వాటర్ బాటిల్స్ తేలేదు. చుట్టుపక్కల ఎక్కడా నీరున్న జాడలేదు.

రెండు మూడుపాకలున్నాయి గానీ అవి

ఊరోకి పంపి, తిండికి ఏదైనా తెప్పిద్దామనుకున్నారు గానీ మొత్తం నూటయాభై మంది పిలల తిండికి ఎంత డబ్బవుతుందో గుర్తొచ్చి అంతలోనే తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు హెడ్‌మిస్ట్రెస్‌లు ఒంటిగంటన్నరయ్యింది. మంత్రిగారి కారు జాడ లేదు....



ఇందరి దాహాన్ని తీర్చగలవా ? పిల్లలదాహాన్ని చూసి, టీచర్లకికూడా దాహమయ్యింది- డ్రైవర్లు బస్సు నడుపుకుంటూవెళ్ళి ఊర్లో నుంచి నీళ్ళు, కొన్ని బిస్కట్ పాకెట్లు తెచ్చారు. ఈలోగా పిల్లల హాహాకారాలు మిన్నుముట్టినాయి.

ఆ రోడ్డమ్మట వెళ్తున్న లారీలూ, బస్సులూ మండుటెండలో మలమలామాడ్తున్న పిల్లల్ని చూసి, జాలిపడసాగాయి. ఇంత ఎండలో వాళ్ళనలా నిర్దాక్షిణ్యంగా నిలబెట్టిన కాన్వెంట్ వాళ్ళని అందరూ తిట్టేవారే!

వచ్చిన నీటిని పిల్లలందరకూ పోసిన తరువాత వారి కేకలు సద్దుమణిగాయి. ఇంక అరగంట గడిచిన తరువాత ఆరేళ్ళపాప ఆక లంటూ గోలచెయ్యడం ప్రారంభించింది. ఉదయ మెప్పుడో టిఫిన్ తిని వచ్చారేమో, అందరికీ కడుపులో ఎలకలు పరిగెత్తసాగాయి టీచర్సు తెచ్చిన బిస్కట్లు పాకెట్లువిప్పి, తలా ఒకటి పంచారు గానీ, అవి ఆకలిని ఎంతవరకూ తీర్చగలవు ?

మార్తాండుడు నడినెత్తికొచ్చాడు. వికసిస్తున్న పువ్వుల్లావచ్చిన పిల్లల ముఖాలుకాస్తా నలిగిన పువ్వులయ్యాయి. తేటతేట నవ్వులతో మల్లెపువ్వుల్లా ఉన్న వారిముఖాలు తీక్షణమైన ఎండలో కంది, గులాబీలా ఎఱ్ఱబాగాయి

నిలబడీ, నిలబడీ వారి కాళ్ళు గుదులెత్త సాగాయి. టీచర్స్ కి, హెడ్ మిస్ట్రెస్ కికూడా చికాగ్గా ఉంది. ఇక నిరీక్షణ చాలించి ఇంటికి పోదామా అనుకున్నారు గానీ, ఇంతసేపు చూసి, తాము వెళ్ళిపోగానే మంత్రిగారొస్తే తమ కలలు కల్లలుగావూ!

పిల్లలు ఆకలితో, నీరసంతో, అలసటతో సోలిపోతున్నారు, తూగిపోతున్నారు. కొంత మందైతే కూర్చోడానికి ప్రయత్నిస్తున్నారు గానీ టీచర్స్ గదమాయింపుతో అంతలోనే మానేస్తున్నారు. పిల్లలస్థితిని కనిపెట్టిన టీచర్లు కాకమ్మ కథలుచెప్పి, పాటలుపాడి వారిని మైమరపిద్దామనుకున్నారు గానీ కుదరలేదు. కడుపునిండా చల్లగా ఉండి మనసంతా హాయిగా ఉంటేకదా కథలూ! కబుర్లూ !! అసలు టీచర్ల గొంతులే సరిగ్గాలేవు. పిల్లలతో అరచీ, అరచీ బొంగురెత్తిపోయాయి

ఊర్లోకి పంపి, తిండికి ఏదైనా తెప్పిద్దామనుకున్నారు గానీ మొత్తం మూటయాభై మంది పిల్లల తిండికీ ఎంత డబ్బవుతుందో

గుర్తొచ్చి అంతలోనే తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. హెడ్‌మిస్ట్రెస్‌లు.

ఒంటిగంటన్నరయ్యింది. మంత్రిగారి కారు జాడలేదు. పిల్లలలో కనీసం కేకలు వేసే శక్తి కూడా హరించుకుపోయింది. ఎండంతా వారి నెత్తిపైననే. నిలబడే సొలిపోతున్నారందరూ!

ఇంతలో ఎవర్తో టీచర్ కేక—మంత్రిగారి కారు వస్తోందంటూ! అంతే! నీరసంగా చతికిలవడ్డ టీచర్లందరూ గబగబా లేచి, పిల్లల్ని సరిగ్గా నిలబెట్టారు. మంత్రిగారి కారు రాగానే పువ్వులు విసరమన్నారు ఇంకా ఏమేంఅనాలో మరీ మరీ చెప్తుండగానే—

జర్రున మంత్రిగారికారు వారి మధ్యనుంచి దూసుకుపోయింది. టీచర్లు చెప్పిన ప్రకారం యాంత్రికంగానే పువ్వులు విసిరారందరూ ముందూ, వెనకగా! కారు చక్రాల క్రింద పడి నలిగిపోతున్నాయి మల్లెలు, గులాబీలు.

ఇంకా కారు పిల్లల దగ్గర ఆగుతుందని, వారందరి చేతా జైకొట్టిద్దామని, ఆ తర్వాత మంత్రిగారిమీద కట్టిన చిట్టిచిట్టి పాటల్ని విని పిద్దామని, అటు తర్వాత గ్రాంట్లు గురించి విజ్ఞప్తి చేద్దామనీ అనుకున్న హెడ్‌మిస్ట్రెస్‌లు కారు ఆగలేదెందుకా అని తల్లడిల్లిపోసాగారు

ఇంకా వారి మీమాంస పూర్తికాకముందే సడన్ బ్రేక్ వేసినట్లు చప్పుడై, ఆ తర్వాత 'అమ్మా' అన్న ఆర్తనాదం అస్పష్టంగా వినబడింది. ఏమయ్యిందా అని అందరూ ఆ చివరికి పరిగెత్తారు. ఎవరో పాప రక్తపు మడుగులో పడిఉంది. ఇంతలో బ్యాక్ డోరు తెరుచుకొని మంత్రిగారు చిరాగ్గా దిగారు. "ఎవరివీ కాన్వెంట్లు?" ఇద్దరు హెడ్‌మిస్ట్రెస్‌లూ అపరాధుల్లా ముందుకి వెళ్ళారు.

"మీకేమైనా బుద్ధుందా అసలు? మండుటెండలో పిల్లల్ని నిలబెడతారా? మేమేం స్వాగతా లిమ్మని ఏడ్చామా మీ దగ్గర? ముందు స్వాగతా లిచ్చి, ఆ తర్వాత మమ్మల్ని ఏవో కోరికలతో వేధించడమేగా మీ పని! మామీదేదో పెద్ద అభిమానం మండి పోతున్నట్లు ఈ పిల్లల్ని ఇలా మాడ్చడందేనికీ? వీరు ఎండలో, సొలిపోయి ఇలా మా కార్ల క్రింద పడితే ఈ వార్త తెలిసిన ప్రజలు మంత్రులు హృదయం లేనివారనీ, అథవా ఉన్నా పాషాణాలనీ మమ్మల్ని తిటుకోరూ! మీ అవసరాలేవో మమ్మల్ని కలుసుకొని అడిగితే వీలైతే చేస్తాం. లేకపోతే లేదు. అంతేకానీ ఇది కాదు పద్ధతి. అవతల అర్జంటు మీటింగు టైమ్ దాటి పోతోంది. ఆ పాపకి సరైన ట్రీట్‌మెంటు చేయించండి. నా పేరు బయటకు రాకూడదు." వడగళ్ళ వానలా గడగడా మాటలు వర్షించి రెండు వంద రూపాయల నోట్లు హెడ్‌మిస్ట్రెస్ చేతిలో కుక్కి, కారుని సైడులాగి, ముఖం ధుమ ధుమ లాడించుకొని, స్పీడుగా వెళ్ళిపోయారు.



ముందుచూపు

"పక్కవాళ్ళింట్లోంచి ఆంధ్రభూమి వీక్లీ తీసుకురా...." అన్నాడు పరమేశ్వరం భార్య పార్వతితో.

వెళ్ళివచ్చిన పార్వతి, "ఎవరిదగ్గరా లేదన్నారండీ" అంది.

"పరేలే....!మనదగ్గరుందిగా, చదువు కుందాం" అన్నాడు పరమేశం.

"పరేగాని! మనదగ్గరుండగా వాళ్ళని ఎందుకు అడగమన్నారు?" అడిగింది పార్వతి.

"అక్కడే వుంది మతలబు. ఎప్పుడూ వాళ్ళు కొనకుండా మనం కొంటే వచ్చి పట్టుకెళుతున్నారు. ఈసారి వాళ్ళు మనల్ని అడగలేరుగా!" అన్నాడు పరమేశం.

—సి. హెచ్. గోపాల్ (హైద్రాబాదు)

రక్తపు మడుగులో ఆరేళ్ళపాప పడిఉంది. ఆకలికి, ఎండకు తట్టుకోలేక శోషవచ్చి పడిపోయిందో, ఏమో ఆమె వీపు పై నుంచి కారు కుడిచక్రాలుపోయాయి. పిల్లలో ప్రాణంపోయిందని స్పష్టంగా తెలుస్తోంది. ఆమె చేతిలోని గులాబీ అల్లంతదూరంలో తుళ్ళి రక్తంలోతడిసి మరీ ఎర్రగాకనబడుతోంది. పిల్లలు విసిరిన మల్లె పువ్వులు కూడా రక్తంలో శుభ్రంగా తడిసి ఎర్రమల్లెలయ్యాయి.

టీచర్లు, డ్రైవర్లు జాగ్రత్తగా పాపనిమోసుకుంటూ బస్ ఫ్రంట్‌సీటులో పడేసారు. హెడ్‌మిస్ట్రెస్‌లు మౌనంగా మంత్రిగారికోసం తెచ్చిన దండల్ని పాపమీద కప్పారు. మల్లె, గులాబీ పూలదండలమధ్య అన్ని బాధలకూ అతీతంగా మల్లెపువ్వులాంటి ముఖమూ, గులాబీలాంటి ఎర్రని పెదాలు కలిగిన పాప నిశ్చింతగా నిద్రపోతోంది.

పిల్లలందరూ అతినిశ్శబ్దంగా బస్సెక్కి సీట్లలో కూర్చున్నారు. బస్సులు చాలా నీరసంగా ఊరివైపు బయలుదేరాయి. ఆ రోడ్డుపైనున్న మల్లెలూ, గులాబీలు ఇంకోసారి నలిగిపోతూ చిక్కముఖాలేసాయి. ❋

